హరీశ్ రావుని కలిసిన బొల్లారం నాయకులు

బొల్లారం, సెప్టెంబర్ 30 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు బాల్‌రెడ్డి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలతో పాటు జరుగుతున్న అభివృద్ధి పనులను హరీశ్ రావు దృష్టికి తీసుకువచ్చారు. సంస్థగతంగా చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వేణు గోపాల్ రెడ్డి, బీరప్ప యాదవ్, సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సతీశ్, మాజీ ఎంపీటీసీ రత్నం నాయకులు పాల్గొన్నారు.

హరీశ్‌రావును ఆయన నివాసంలో కలిసిన కౌన్సిలర్లు, నాయకులు

నివాళులర్పించిన ఎమ్మెల్యే

కోహీర్, సెప్టెంబర్ 30 : మండలంలోని రాజనెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి (49) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. శ్రీనివాస్‌రెడ్డి మృతి చెందిన విషయం తెలిసిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే వెంట ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, ఆనంద్, గాలప్ప, పద్మారావు, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

చిట్కుల్ సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో కలెక్టర్ బస

పటాన్‌చెరు, సెప్టెంబర్ 30 : చిట్కుల్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో కలెక్టర్ వల్లూరి క్రాంతి బస చేసేందుకు వచ్చారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను కలెక్టర్ వల్లూరి క్రాంతి రాత్రి సమయంలో సందర్శించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాత్రి బస చేసేందుకు కలెక్టర్ తరలిరావడంతో వివిధ శాఖల అధికారులు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకులంలోని ప్రిన్సిపాల్ రూం, క్లాస్‌రూం, కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టడీ అవర్స్‌లో చదువుకుంటున్న విద్యార్థినులను క్లాసులు ఎలా ఉంటున్నాయి.? పాఠాలు బాగా అర్థం అవుతున్నాయా.? అంటూ ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. మండల స్పెషల్ ఆఫీసర్ దేవూజా, పటాన్‌చెరు తహసీల్దార్ రంగారావు, ఎంపీవో హరిశంకర్‌గౌడ్, ఎంఈవో నాయక్, కార్యదర్శి కవిత, చిట్కుల్ మాజీ ఉప సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 30 : జిల్లాలో అక్టోబర్ 3 నుంచి 9వ తేదీ వరకు జరిగే ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు విడతల్లో పరీక్ష ఉంటుందన్నారు. డీఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో జరిగే ఓపెన్ స్కూల్ పరీక్షల్లో భాగంగా ఎస్ఎస్‌కి సంబంధించి 289 మంది, ఇంటర్మీడియట్‌కు సంబంధించి 704 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని వివరించారు. ఈ సమావేశంలో ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ ఎస్ వెంకటస్వామి, డీఎంఅండ్‌హెచ్‌వో గాయత్రీదేవి, డీఐఈవో గోవింద్‌రాం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

బొల్లారం, సెప్టెంబర్ 30 : అన్ని వార్డుల్లో తగిన వసతులను కల్పించడమే లక్ష్యమని బొల్లారం మున్సిపల్ చైర్పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 12, 13, 14 వార్డుల్లో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు చైర్పర్సన్ రోజా బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు. మున్సిపల్ సాధారణ నిధులు ఒక్కో వార్డుకు రూ.50 లక్షల చొప్పున కేటాయించి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల కనీస అవసరాలను తెలుసుకుంటూ సమకురుస్తున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులు ఈసందర్భంగా స్థానికులు చైర్పర్సన్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్లు బాలమణి, వేణు పాల్ రెడ్డి, ఏఈ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ రత్నం, స్థానిక నాయకులు కృష్ణ, భరత్ చారి, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య ఇబ్రహీం, శ్రీను, కాంట్రాక్టర్, స్థానికులు పాల్గొన్నారు.

14వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ రోజాబాల్‌రెడ్డి

తారా కళాశాలలో సాహిత్య సభ

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 29 : ఆధునిక తెలుగు సాహిత్యానికి గురజాడ అప్పారావు నవయుగ వైతాళికుడని ప్రముఖ కవి, విమర్శకుడు, సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వర రావు అన్నారు. సోమవారం తారా ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో సాహిత్య సభ నిర్వహించారు. 'యుగకర్తగా గురజాడ అప్పారావు' అనే అంశంపై నిర్వహించిన ఈ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మూఢనమ్మకాలను తొలిగించేందుకు గురజాడ కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్, తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ మడపటి మహంతయ్య, ఉపన్యాసకులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రచ్చ సుమతీ దేవి, డాక్టర్ ఐండ్ల సంధ్య పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 30 : తిరుమల తిరుపతి లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. అంతకుముందు స్థానిక బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్లకార్డులు ప్రదర్శించారు. విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ ప్రాంత ప్రముఖ్ మధురనేని సుభాష్, సహ ప్రముఖ్ బ్రహ్మానందం, విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్, కార్యదర్శి ప్రకాశ్, వివిధ విభాగాల ప్రముఖులు శ్రీధర్‌గౌడ్, ప్రభు గౌడ్, చిరంజీవి, మనోజ్, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

సంగారెడ్డి, సెప్టెంబర్ 30 : ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను సంబంధిత అధికారులు సకాలంలో అర్హులకు అందించి ఆర్థిక భారాన్ని తగ్గించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. సోమవారం పట్టణంలోని పోతిరెడ్డిపల్లి పీఎస్ఆర్ గార్డెన్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డితో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల పంపిణీలో జాప్యం లేకుండా అధికారులు చూడాలన్నారు. నియోజకవర్గంలోని రెండు పట్టణాలు, నాలుగు మండలాల పరిధిలో 741 మందికి రూ.7,41,85,956 కోట్ల చెక్కులను అందజేశామన్నారు. కొత్తగా పెండ్లిళ్లు చేసుకున్న నూతన వధూవరులు తమతమ తల్లిదండులకు చేయూతగా చెక్కులను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో గ్రామాల తరలివచ్చిన లబ్ధిదారులు, నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల

విద్యుత్‌శాఖ నష్టపరిహారాలు అందజేత

గుమ్మడిదల/పటాన్‌చెరు, సెప్టెంబర్ 30 : విద్యుదాఘాతానికి తనువు చాలించిన వ్యక్తుల బాధితకుటుంబాలకు విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన నష్టపరిహారాన్ని ఎమ్మెల్యే అందజేశారు. జిన్నారం మండలం ఊట్ల గ్రామ పంచాయతీకి చెందిన నల్ల సాయికుమార్ ఇటీవల విద్యుదాఘాతానికి మృతి చెందారు. కుటుంబానికి విద్యుత్‌శాఖ రూ.5 లక్షలు నష్ట పరిహారాన్ని మంజూరు చేసింది. ఈపరిహారాన్ని సోమవారం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బాధితకుటుంబానికి చెక్కు అందజేశారు. గుమ్మడిదల మండలం అన్నారం, జిన్నారం మండలం లక్ష్మీపతిగూడెం గ్రామాల్లో ఇద్దరు రైతులకు చెందిన రెండు బర్రెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో రూ.40 వేలచొప్పున రూ.80 వేలు నష్ట పరిహారాన్ని అందజేశారు. జిల్లాపరిషత్ మాజీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, జడ్పీటీసీ కుమార్‌గౌడ్, నాయకులు సద్దివిజయభాస్కర్‌రెడ్డి, మహ్మద్‌హుస్సేన్, తుపాకులరాజు, మహేశ్, లక్ష్మణ్, రవి, దాది రమేశ్ తదితరులు ఉన్నారు.

బాధితులకు నష్టపరిహారాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

ప్రజావాణికి స్పందనకు కరువు

జహీరాబాద్, సెప్టెంబర్ 30 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజాధరణ కరువైంది. నియోజకవర్గంలోని జహీరాబాద్, న్యాల్‌కల్ తహసీల్‌లో ఒక్కొక్కటి చొప్పున, మొగుడంపల్లి, ఝరాసంగంలో మూడు చొప్పున వివిధ సమస్యలపై ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రాలైన తహసీల్‌లో ప్రజావాణిని నిర్వహిస్తున్నారు. సంబంధిత శాఖాధికారులు ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతోనే స్పందనకు నోచుకోవడం లేదు. సంబంధిత శాఖాధికారులు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

న్యాల్‌కల్ తహసీల్‌లో నిర్వహించిన ప్రజావాణికి హాజరైన పలు శాఖల అధికారులు

వీరభద్రేశ్వరాలయ హుండీ లెక్కింపు

రాయికోడ్, సెప్టెంబర్ 30 : రాయికోడ్ మండల కేంద్రంలోని వీరభద్రేశ్వర ఆలయంలో సోమవారం స్వామి వారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 4 నెలలకు గానూ రూ.3,54, 388 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప తెలిపారు. పర్యవేక్షకులుగా ఉమ్మడి మెదక్ జిల్లా దేవదాయ శాఖ సూపరిండెంటెండ్ శివరాజ్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ఎస్సై నారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

స్వామి వారి హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

ఖోఖోలో 'గురుకుల'కు ప్రథమ స్థానం

హత్నూర, సెప్టెంబర్30 : జిల్లా స్థాయిలో నిర్వహించిన ఖోఖో క్రీడాపోటీల్లో హత్నూర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచింది. ఈనెల 28న బీహెచ్ఈఎల్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి ఖోఖో పోటీలు జరుగగా, జిల్లా వ్యాప్తంగా 28 మండలాల పాఠశాలల విద్యార్థులు క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. బాలుర అండర్-14,17 విభాగంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో హత్నూర విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి అండర్-17లో జిల్లా స్థాయిలో ప్రథమస్థానం, అండర్-14లో రెండో స్థానంలో నిలిచారు. దీంతో జిల్లా స్థాయిలో కొనసాగిన క్రీడాపోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య అభినందించారు. పీడీ సురేందర్, పీఈటీ శాంతి కుమార్‌లను ప్రోత్సహించారు.

ఖోఖోలో జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన హత్నూర గురుకుల విద్యార్థులు

అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు

కల్హేర్, సెప్టెంబర్ 30: అంటరాని తనం, రెండు గ్లాసుల పద్ధతి పాటించిన వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శివ శ్రీనివాస్ హెచ్చరించారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఇందిర నగర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి పాటించే యజమానులపై అదే విధంగా ఏచోటనైన అంటరాని తనం అంటూ వివక్షత చూపించే వారిపై చర్యలు తప్పవన్నారు. ఆర్ఐ మల్లేశం, కానిస్టేబుల్ లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

నిజాంపేట్, సెప్టెంబర్ 30 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నిజాంపేట్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా రెజ్లింగ్ చాంపియన్ పోటీలను ఆయన ప్రారంభించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ వారీస్, నాయకులు రాధాకిషన్, రఘుపతిరెడ్డి, శంకర్, శ్రీకాంత్, వెంకటేశం, రాములు, రవి, లింగారెడ్డి, పరుశ్రాం, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో రెజ్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సింగూరు ప్రాజెక్టుకు పెరిగిన వరద

పుల్కల్,సెప్టెంబర్ 30 : సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టుకు సోమవారం మళ్లీ వరద పెరిగింది. ఆదివారం వరద తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్టు అధికారులు క్రస్ట్ గేట్లను మూసివేశారు. మళ్లీ సోమవారం ఉదయానికి వరద తీవ్రత పెరగడంతో 10.40 గంటలకు ప్రాజెక్టు 11వ గేటు 2.00 మీటర్ల ఎత్తు లేపి దిగువకు నీటిని విడుదల చేశారు.సోమవారం 7263 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. 13,5 57 క్యూసెక్కుల నీరు దిగువకు వదిలినట్లు ప్రాజెక్టు ఏఈ మహిపాల్‌రెడ్డి తెలిపారు. క్రస్ట్ గేటు ద్వారా 10734 క్యూసెక్కులు ,విద్యుదుత్పత్తి కోసం జెన్కోకు 2823 క్యూసెక్కుల నీటిని వదిలినట్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా, ప్రాజెక్టులో 29.887 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గొర్రెల కాపరులు, మత్స్యకారులు నది పరీవాహక ప్రాంతాలకు వెళ్లకూడదని నీటి పారుదల శాఖ అధికారులు హెచ్చరించారు.

డీఎస్సీ ఫలితాల్లో లక్ష్మణ్‌కు మూడో ర్యాంకు

కల్హేర్, సెప్టెంబర్ 30 : ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో మార్డి గ్రామానికి చెందిన జుమ్మ లక్ష్మణ్ జిల్లాలో మూడో ర్యాంకు సాధించడం గ్రామస్తులందరికీ గర్వంగా ఉందన్నారు. డీఎస్సీ ఫలితాల్తో 78.70 మార్కులు సాధించడానికి లక్ష్మణ్ అహర్నిశలు శ్రమించారన్నారు. ఏ పరీక్ష ఫలితాల్లోనైనా పట్టుదలతో శ్రమిస్తే విజయాలను సాధించి ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

జుమ్మ లక్ష్మణ్

క్రషర్, క్వారీలను శాశ్వతంగా తొలిగించాలి

జిన్నారం, సెప్టెంబర్ 30 : మాదారం గ్రామ పరిధిలో ఉన్న కంకర క్రషర్, క్వారీల అనుమతులు రద్దు చేసి ప్రజల ఆరోగ్యాలు, పంటలను కాపాడాలని గ్రామస్తులు కలెక్టర్ వల్లూరు క్రాంతిని కోరారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేసి సమస్యను వివరించారు. గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 210లో గల అసైన్డ్ భూమిలో కొన్నేండ్లుగా క్రషర్లు, క్వారీలు ఏర్పాటు చేసి బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తుండడంతో ఇండ్లు బీటలు పారుతున్నాయని, పంటలు దెబ్బతింటున్నాయని, ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే విచారణ జరిపి క్రషర్, క్వారీలను శాశ్వతంగా మాదారం గ్రామ శివారులోంచి తొలగించాలని కోరారు.

కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతి పత్రాన్ని అందజేస్తున్న మాదారం గ్రామస్తులు

కస్తూర్బా లో బతుకమ్మ సంబురాలు

హత్నూర, సెప్టెంబర్ 30 : మండల కేంద్రమైన హత్నూరలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. పాఠశాలలో తీరొక్కపూలతో బతుకమ్మలను తయారు చేసి పాఠశాల ఆవరణలో బతుకమ్మ ఆటలాడుతూ పాటలు పాడుతూ సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం బతుకమ్మలను సమీప కుంటలో వదిలిపెట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు.

బతుకమ్మ సంబురాలు నిర్వహించిన ఉపాధ్యాయులు

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలు అందజేత

పురస్కారాలను అందజేస్తున్న జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశీనాథ్

జహీరాబాద్, సెప్టెంబర్ 30 : జహీరాబాద్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలను జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశీనాథ్ అందజేశారు. సోమవారం స్థానిక డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గత నెలలో ఆర్టీసీకి ఆదాయం సమకూర్చడంలో ఎలాంటి రిస్క్ లేకుండా ఉత్తమ పనితీరును కనబర్చిన ఉద్యోగులకు సన్మానించి, ప్రగతి చక్రం పురస్కారాలను అందజేశారు. జహీరాబాద్ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, ఆర్టీసీ సూపర్ వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

జిల్లాలో పోలీస్ యాక్టు అమలు

సంగారెడ్డి, సెప్టెంబర్ 30 : జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నెల రోజుల పాటు 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని, పోలీసుల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెన్నూరి రూపేశ్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు అక్టోబర్ 1 నుంచి 31తేదీ వరకు అమలులో ఉంటుందని సూచించారు. జిల్లా పరిధిలో ముందస్తూ పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, మైకు పెట్టుకొని తిరగడం, సభలు, సమావేశాలు, నిరాహార దీక్షలు నిర్వహించరాదన్నారు. అనుమతి లేకుండా సమావేశాలు ఏర్పాటు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాల్వలో నింపిన మట్టి తొలిగింపు

రామచంద్రాపురం, సెప్టెంబర్ 30 : తెల్లాపూర్‌లోని కుమ్మరికుంట వరద కాల్వలో కొందరు వ్యక్తులు మట్టిని నింపి ఆక్రమణకు యత్నించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు కాల్వ ఆక్రమణను అడ్డుకున్నారు. ఈ విషయంపై తెల్లాపూర్ కమిషనర్ సంగారెడ్డి స్పందించి సోమవారం వరద కాల్వలో మట్టిని నింపిన ప్రదేశాన్ని సందర్శించారు. జేసీబీ సహాయంతో కాల్వలో నింపిన మట్టిని తొలిగింపజేసి వరద కాల్వను పునరుద్ధరించారు. చెరువులు, కుంటలకు సంబంధించిన ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, వరద కాల్వలపై ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే గ్రామస్తులు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ సూచించారు. బీఆర్ఎస్ నేతలు గుడ్ల సాగర్, వడ్డే నర్సింహులు, గ్రామస్తులు ఉన్నారు.

వరద కాల్వలో నింపిన మట్టిని జేసీబీతో తొలిగింపజేస్తున్న కమిషనర్ సంగారెడ్డి

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్, సెప్టెంబర్ 30 : బీఆర్ఎస్ నాయకుడిని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు దస్తగిరి భార్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారితో పాటు తాజా మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, కురుమ సంఘం తాలుక ఉపాధ్యక్షుడు మల్గొండ, మాజీ సర్పంచ్ వెంకన్న, మాజీ సర్పంచ్ హనుమంతు, నాయకులు లక్ష్మారెడ్డి, మాణిక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయిలు, శేఖర్ ఉన్నారు.

పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

సిర్గాపూర్, సెప్టెంబర్ 30 : గ్రామాల్లో ప్రతి పౌరుడు తమ పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఉమాశంకర్ అన్నారు. సోమవారం మండలంలోని పోచాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్తులతో సమావేశమై పౌర హక్కుల విషయాలపై అవగాహన కల్పించారు. గిర్దావర్ మదన్, హెడ్ కానిస్టేబుల్ తుకారం, సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్, సెప్టెంబర్ 30 : రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని న్యాల్‌కల్ మండల డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఖలీల్‌పూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. డిప్యూటీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంరావు, గ్రామ నాయకులు తుక్కన్న, పూర్ణచందర్ పాల్గొన్నారు.

బొల్లారం పారిశ్రామికవాడలో భారీ వర్షం

బొల్లారం, సెప్టెంబర్ 30 : బొల్లారం పారిశ్రామికవాడలో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలతో సహా పారిశ్రామిక వాడలోని రోడ్లన్నీ జలమయంగా మారా యి. దాదాపు గంటపాటుసేపు కురిసిన భారీ వర్షానికి వాహనదారులు, స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షంతో భారీగా వరద చేరడంతో లోతట్టు ప్రాంతాల్లోని జనం ఇబ్బందిపడ్డారు.

వానకాలం ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

సంగారెడ్డి, సెప్టెంబర్ 30 : ప్రభుత్వ నిబంధనలకు లోబడి వానకాలం ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సహకరించాలని కోరారు. సమావేశంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ ఆంజనేయులు, సిబ్బంది హాజరయ్యారు.

కొత్తూర్(బి) ట్రైడెంట్‌లో క్రషింగ్ సీజన్ ప్రారంభానికి సన్నాహాలు

జహీరాబాద్, సెప్టెంబర్ 30: జహీరాబాద్ నియోజకవర్గంలోని కొత్తూర్(బి) ట్రైడెంట్ కర్మాగారంలో క్రషింగ్ సీజన్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు యాజమాన్యం పేర్కొంది. సోమవారం స్థానిక కర్మాగారం డైరెక్టర్ ఖిజరయపై ఆధ్వర్యంలో సర్వమాత ప్రత్యేక ప్రార్థ